అభాగిని

* శ్రీమతి నాయని స్వప్నకుమారి *

అప్పుడే డిస్‌పెన్సరి నుండి వచ్చాడు రామారావు. "రాముా మీ మామయ్య ఉత్తరం వ్రాశాడురా నిన్ను రమ్మని కమల యొక్క సంవత్సరీకం ఇక్కడ కాకుండా అక్కడ చేయాలని ఆయన ఉద్దేశ్యమట నీతో మాట్లాడాలని రమ్మని వ్రాశాడురా." అన్నది తల్లి తల్లి మాటలు వినీ విననట్లు నటిస్తూ మామగారి వద్దనుండి వచ్చిన కవరు తీసి చదివాడు రాముా తల్లి మళ్ళీ అన్నది "యేమంటావురా పోయేటట్లేనా?" రామారావు ఆమాటలు చెవిన వెయ్యలేదు. పిచ్చిపట్టినట్లు "కమలా" అని అరిచాడు ఆవేశంగా! తల్లి అదిరిపడి "అదేం రాముా ఆ కేక" అంటూ కొడుకు ముఖము చూచింది రామారావు కళ్ళలోనన్నీళ్లు తళ తళా మెరసినయి ఇంకేమన్నా అంటే ఆవేశ పడతాడని తెలిసి మాట్లాడకుండా అక్కణ్ణుంచి లేచిపోయింది

రామారావుకు ఆ ఉత్తరం చూడగానే రెండు సంవత్సరాల క్రిందట గడచిన జీవితమంతా సినీమాలో బొమ్మల్లాగా కళ్ళయెదుట తిరిగింది మనస్సేమీ బాగుండలేదు లేచి మేడమీద తన గదిలోనికి పోయాడు మనశ్శాంతికోసం రేడియో ట్యూన్ చేశాడు లాభంలేకపోయింది. రేడియో ఆపి పిట్టగోడ ఆనుకుని నిలబడ్డాడు, మళ్లీ ఉత్తరం చదివాడు.

కమల రాముా మేనత్త కూతురు ఆ అమ్మాయికి తల్లి లేదు తండ్రి చాలా గారాబంగా పెంచాడు పల్లెటూరిలో ఉండడంచేత చదువేమంత రాదు కాని పల్లెటూరి చదువు చదివింది చాలా తెలివైనది కమలను రాముాకిచ్చి చేయాలని తండ్రి చాలా ఉబలాట పడ్డాడు

రాముా కాలేజిలో చదువుకునే రోజుల్లో ఒక అమ్మాయిని ప్రేమించాడు ఆ అమ్మాయి "నీరా" రాముా క్లాస్‌మేట్ చాలా చక్కనిది కాని ఆ అమ్మాయి తన్ను ప్రేమించిందో లేదో రాముా తెలుసుకోలేకపోయాడు అయినా ఆశలన్నీ ఆ అమ్మాయిమీద పెట్టుకున్నాడు ఇటువంటి పరిస్థితుల్లో కమలనిచ్చి వివాహం చేయాలని తల్లి దండ్రులనుకున్న పట్టుదలకు రాముా లొంగలేదు రాముా నాన్నగారయితే నాచెల్లెలు చిట్టచివరి కోరిక తన కూతురుని నా కోడలుగా చేసుకోమని చెప్పి వాగ్దానము తీసుకొని మరీ చనిపోయింది తీర్చక తప్పదన్నారు రాముా నీరా యొక్క విషయం చెప్పాడు తల్లీ తండ్రీ నవ్వి "మన కులమా స్థలమా' అదిగాక ఆ అమ్మాయి నిన్ను అంగీకరించిందో లేదో తెలియదు ఆ అమ్మాయి ఒప్పుకున్నా మేము ఒప్పుకోవద్దా! కమల మేనత్త కూతురు మనకూ వాళ్లకూ ఇష్టం అందకత్తె పెద్దచదువు చదువుకోలేదన్న లోపమేగాని, గుణానికి, బుద్ధికి ఆ అమ్మాయిని మించినవారెవ్వరూ లే"రన్నారు కాని రాముా మనస్సంగీకరించలేదు రాముా నాన్నగారికి కోపంకూడా వచ్చింది— "డాక్టరు చదవాలని అనుకుంటున్నావు, దానికి డబ్బు కావాలిగా! నీవు గనుక కమలను చేసుకోకపోయినట్లయితే నీ సంబధం వదులుకోవలసి వస్తుంది మాకు కొడుకు పుట్టనేలేదనుకుంటా"మని నిక్కచ్చిగా చెప్పాడు ఇంట్లో ఆరోజంతా ఒకరభసయింది ఇటు తల్లికీ తండ్రికీ, అటు భవిష్యత్తుకూ చెడి కూర్చోవడం తెలివితక్కువని గ్రహించాడు రాముా మనస్సు కమలను చేసుకోమని చెప్పింది కాని యేమనస్సయితే కమలను చేసుకోమని చెప్పిందో ఆ మనస్సే కమలను ప్రేమించలేకపోయింది. రాముా ప్రేమతో ప్రమేయం లేదనుకున్నాడు ఒక నిశ్చయానికి రాముా వచ్చాడు కమలను చూడ్డానికి తల్లీ దండ్రితో మరునాడే వాళ్ళ ఊరు బయలుదేరారు

అదొక పల్లెటూరు రామారావు మామయ్య కరణం కరిణానికి తగ్గ హోదా బస్తీలలో ఉండే మేడలు కాకపోయినా పూరిండ్లు, పెంకుటిండ్లు ఆ పల్లెకు చాలా శోభను కూర్చాయి రాముా మామయ్య యిల్లు ఒక పెంకుటిల్లు చుట్టూ ముళ్ళకంచెలతో కట్టిన ప్రహరి లోపల చిన్న చిన్న మొక్కలతో ఒక తోట రాముా వాళ్ళను చూడగానే వాళ్ళ మామయ్య చాలా గాబరా పడ్డాడు 'ఆ పల్లెటూరిలో బస్తీలనుండి వచ్చిన వారికి సౌకర్యం చెయ్యాలంటె చాలా కష్టం కాని అనుభవశాలి కనుక తనకు తాను సంబాళించుకున్నాడు

ఇంట్లో సందడిగా ఉన్నది ఎంత సందడిగా ఉన్నా ఆ యింట్లో, మేనత్త లేని లోపం కనబడుతూనే ఉన్నది ఇంటికి ఇల్లాలు శోభ ఇల్లాలితోనే ఆ యింటి కళాకాంతులు కూడా పోతాయి రాముా వాళ్ళంతా బయట

వరండాలో కూర్చున్నారు రామూ కమలను చూచాడు ఆ అమ్మాయి అందముగానే ఉన్నది. కాని అతని మనస్సులో స్థిరంగా నిలిచిన నీరా ఇంకా అందగత్తెఅని పించింది రామూకు అందుకే అతని హృదయంలో కమలకు స్థానం ఇవ్వలేకపోయాడు. అయినా తల్లి తండ్రుల ఆజ్ఞకు బద్ధుడయ్యాడు

చదువు పూర్తయింది రామారావు వివాహం చాలా వైభవంగా జరిగింది తన చెల్లెలు మాట తీర్చానని రామూ నాన్న చాలా సంతోషించాడు. రామూ కాకినాడలో ప్రాక్టీస్ పెట్టాడు. వివాహమైన వెంటనే కమలను కాకినాడకు తెచ్చి వప్పజెప్పి వెళ్ళిపోయాడు కమల తండ్రి ప్రాక్టీస్ బాగా సాగుతూంది పల్లెటూరిలో చిన్న చిన్న పెంకు టిండ్లలో అలవాటుపడిన కమల ఆ పెద్ద భవంతి చూచి చాలా ఆశ్చర్యపడింది అత్తా, మామా, తనూ, భర్తా తప్ప ఇంకెవరూ లేరు భర్త యెప్పుడూ రోగుల పనిలోమునిగి తేల్తూ ఉండేవాడు అత్తా మామా పెద్దవారు గనుక కృష్ణా, రామా అంటూ ఒక మూల కూర్చునేవారు వంటపని అంతా కమలే చూచేది ఎంతమంది నౌకర్లున్నా తన వాళ్లకు తను సేవ చేయడంలో ఆవిడకు తృప్తి. ఇంక భర్త తన విషయం పట్టించుకునేవాడే కాడు తనక్కడ ఉంటే అసలు రానేరాడు తనతో అసలు మాట్లాడడు. ఎన్ని భోగ భాగ్యాలుంటె ఏంలాభం? సతికి పతే దైవమని కమల ఉగ్గుతో నేర్చుకుంది. అటువంటి పతే మాట్లాడ కుండా ఉంటే సతికెంత కష్టం!

"నేనేమైనా అపరాధం చేశానా!" అని తనకు తాను ప్రశ్నించుకునేది తను బావను వివాహం చేసుకుంటా ననడం తప్పా' తన తప్పు తనకు చెప్పి శిక్ష విధిస్తే సులభంగా అనుభవించేదేమో' కాని భర్తముభావంగా, మాట్లాడ కుండా ఉండడం సహించ లేకపోయింది కాని ఆవిడేమి చేయకలదు! తనలో తాను ఈ విషయం ఆలోచిస్తూ కుమిలిపోయేది.

ఆ రోజు మటుకు కమల విషయంలో చాలా రభస జరిగింది చాకలివాడు ఇస్త్రీ గుడ్డలు తెచ్చాడు అత్తగారు పద్దు చూచి "కమలా బావ గుడ్డలు బావ పెట్టిలో సర్దమ్మా" అంటూ చెప్పి పోయింది అత్తగారి మాట కాదనడం కమల నేర్చుకోలేదు కాని భర్త గదికి వెళ్ళడం భయం అటువైపు తనెప్పుడూ వెళ్ళలేదు అత్తమ్మ ఒకటికి మూడుసార్లు చెప్పేటప్పటికి ఆ పని ఆవిడకు చేయక తప్పిందికాదు ఆరోజు కమల భర్త ఇంట్లో లేడు బట్టలు తీసుకుని మేడపైకి పోయి, తలుపు తెరచి అన్నీ సరిగ్గా సర్ది మామూలుగా గొళ్ళెం పెట్టి వచ్చేసింది కమల.

మరునాడు ప్రొద్దున్న మామూలుగా రామూ స్నానం చేసి బట్టలు తీద్దామని పెట్టె తీస్తె అన్నీ సర్ది ఉన్నవి "అమ్మా ఎవరమ్మా నా పెట్టె సర్దిందని" అనుమానంగా అడిగాడు వంటింట్లో కాఫీ ఫలహారాలు చేస్తున్న కమల ఈ మాటలు విని అదరిపడింది "ఎవరేమిట్రా కమల సర్దింది" అన్న తల్లి మాటలు విని ఉగ్రుడై "ఆవిడను నా గదిలోనికి యెవరు రమ్మన్నారమ్మా! నీ కెన్నిసార్లు చెప్పినా అంతే" అన్నాడు విసురుగా! తల్లికి కోపం వచ్చింది. "నీ గదిలోకి రావడానికి, నీతో మాట్లాడ్డానికి, నీ సేవ చెయ్యడానికి కాకపోతే దాని నీ వెందుకు పెళ్లి చేసుకుంది" అంటూ అరిచింది "మీరు చేసుకోమన్నారు గనుక చేసుకున్నాను నాకు కమలతో అవసరం లేదు. కావాలంటె మనవర్తి క్రింద డబ్బు పంపిస్తాను వాళ్ళ నాన్నవద్దకుం పపండి" అంటూ దురుసుగా లేచిపోయాడు రామూ! కమల కళ్ళల్లో నీళ్ళు నిండినయి. తల్లిముఖం దిగాలు పడిపోయింది.

అంత విసురుగా వెళ్లి మేడపైన గదిలో కూర్చుని ఆలోచింపసాగాడు రామూ "కమలనెందుకు ప్రేమించ లేకపోతున్నాను నీరానెందుకు మరువలేకున్నాను కమల యేమపకారం చేసింది తనను పెండ్లి చేసుకోవడం ఆవిడ తప్పా? తన స్థితిగతుల్నన్నీ చెప్పిఉంటె కమల తన్ని వివాహం చేసుకోవడానికి వప్పుకునేదా?"— ఈరోజు తను చేసిన పనికి తనమీదే అతనికి అసహ్యమేసింది కమలను ప్రేమించాలని నిశ్చయం చేసుకుని క్రిందకి దిగి వచ్చాడు ఇల్లంతా చూచాడు కమల యెక్కడా కనిపించలేదు ఏం చెయ్యడానికి తోచక షికారు బయలుదేరాడు. పార్కులో కూర్చుని రేడియో వింటున్న రామూకు ఎవరో భుజం మీద చెయ్యి వేసినట్లనిపించింది పాత స్నేహితుడు! అతనే నీరా అన్న మోహన్. "మోహన్ నీ వెప్పుడొచ్చావు కాకినాడ" కంటూ భుజం తట్టాడు. "నిన్ననే వచ్చాను ఇక్కడ నీరా పని చేస్తున్నది అమ్మ, నాన్నా అంతా ఇక్కడే ఉంటున్నారు" అని మోహన్ అనగానే రామూ మనస్సు మళ్ళీ కలత పడ్డది కమలను ప్రేమిద్దామనుకున్న ఊహ నిలువనేలేదు. నీరాను చూడాలన్న కుతూహలం కలిగింది. కమల జీవితం ఇందుకే నాశన

మయింది రాముా, మోహన్ చాలాసేపు మాట్లాడు కున్నారు. కొంతసేపు గడచిన జీవితాన్ని గురించి మాట్లాడారు. రాముా నీరాను చూడాలన్న తన కాంక్షను మోహనుకి చెప్పాడు అతను ఎటూ తేల్చక ముభావంగా సమాధానమిచ్చాడు ఇద్దరు స్నేహితులు సెన్నిహా చూచుకుని ఎవరింటి దారి వాళ్ళు పట్టారు

రాముా ఇంటికి వచ్చేటప్పటికి 11 గంటలయింది పిక్చరు చాలా పెద్దది ఎప్పుడూ ఇంట్లో తల్లిదండ్రులకు చెప్పకుండా ఎక్కడికీ వెళ్ళేవాడుకాడు ఆవేళ స్నేహితుని బలవంతాన వెళ్ళాడు తలుపు దగ్గరగా వేయడం వల్ల ఎవరినీ పిలువవలసిన అవసరం లేకుండా పోయింది. ఇల్లంతా నిశ్శబ్దంగా ఉన్నది కమల గది తప్ప తక్కిన భాగమంతా చీకటిగా ఉన్నది ఏంచేస్తున్నదో చూడాలన్న ఆశ కలిగింది నేరుగా డైనింగ్ హాలుకు దారితీశాడు టేబిల్ మీద అన్నీ సర్దిఉన్నవి మాట్లాడకుండా అన్నీ పెట్టుకు తిని చక్కా లేచాడు.

మరునాడు నీరాను కలుసుకుని మాట్లాడి ఇంటికి తిరిగి వచ్చేప్పటికి రాత్రి 8 గంటలు పంచలో మామగారు మంచం మీద కూర్చుని ఉన్నారు ఆయన్ని చూడగానే రాముా కొంత వెనక్కి తగ్గాడు. తనకుతాను సర్దుకుని "అంతా కులాసా మామయ్యా" అని అడిగాడు "అంతా కులాసా నాయనా! అమ్మాయి కమలను తీసుకెళదామని వచ్చాను వచ్చే వారం మీ అత్తగారి తిధి పెండ్లయిన తరువాత కూతురూ, అల్లుడూ కూడా యింట్లో ఉండి తిధి జరిపితే ఇల్లు నిండుగా ఉంటుందన్న కోరిక" అని అన్నాడు మామగారు ప్రాధేయపడుతున్నట్లు

"కమలను తీసుకెళ్ళండి నేను రాను హాస్పటల్‌లో పని చాలా వుంది మీరేమీ అనుకోకండి త్వరలో నాకు వీలు దొరకగానే నేనూ వస్తాను"అని ఎంతో వినయంగా చెప్పాడు

కమలకసలు ఇష్టం లేదు భర్తను విడిచి వెళ్ళడం "పుట్టింటికి వెళ్తే మళ్ళీ తిరిగి అత్తింటికి రాగలమా అన్న శంక కలిగింది వెళ్లకుండా ఉండడం సాధ్యమా! కన్న తండ్రి ప్రేమతో రమ్మని పిలిస్తే! చిన్నప్పట్నుంచి తల్లి లేక పోయినా తనే తల్లిగా పెంచిన తండ్రి పిలిస్తే పోకుండా ఉండడమా!" అని కన్నీరుతో కిటికీ పట్టుకుని ఆలోచిస్తున్నది ఇంతలో "కమలా"అని అంటూ అత్తగారువచ్చింది.

"ఇంకా ఆలశ్యం చేస్తున్నావేమే, బండి సిద్ధంగా ఉన్నది మీ నాన్నగారు తయారుగా ఉన్నారు వెళ్ళిరా!" అన్నారు

కమల కళ్ళలో నీళ్ళు మెఱసెయ్

"అదేమిటి యేడుస్తున్నావు శుభమాఅంటు వెళ్తూ విచారం దేనికి" అని అత్తగారు మందలించింది.

పైట చెరగుతో కళ్ళ నీరు తుడుచుకుని అత్తగారికి నమస్కరించి బండి దగ్గరకొచ్చి నిలబడింది

"బావను కూడా అడిగి శలవ తీసుకురామ్మా" అన్నాడు తండ్రి

భర్త దగ్గరనుండి ఏ విధంగా సమాధానమొస్తుందో తనకు తెలుసు తండ్రి మాటలు వినీ విన నట్లుగా కన్నీళ్లతో ఆ నిర్భాగ్యురాలు కదిలింది.

కమల పుట్టింటికి వెళ్ళి రెండు నెలలు గడచినయ్ ఇంత వరకూ రాముా వెళ్ళి తీసుకుని రాలేదు ఆమె వ్రాస్తే ఉత్తరానికైనా సమాధానమివ్వలా! ఒకరోజున మామయ్యా వద్దనుండి ఉత్తరం వచ్చింది "అందులో కమలకు జ్వరంగా ఉన్నదని, వైద్యులంతా మనోవ్యాధని చెప్పారని" ఉన్నది నీ కోసం కలవరిస్తుంది రమ్మని వ్రాశారు. ఆ ఉత్తరాన్ని చింపి చిత్తుకాగితాల బుట్టలోనికి చేర్చాడు రాముా అట్లాగే చాలా ఉత్తరాలు వచ్చినయ్ రాముా చలించలేదు.

ఆ రోజు ఆసుపత్రి వర్కుయిపోయింది. ఇంటి దగ్గర తీరిగ్గా కూర్చుని ఆలోచిస్తున్నాడు ఇంతలో తలుపు త్రోసుకుని "హల్లో రాముా" అంటూ నీరా లోపలకి ప్రవేశించింది చిన్ననాటి ప్రేయసిని చూడగానే చెదరిన ఆశలన్నీ తిరిగి దగ్గరగా చేరుకున్నాయి

"వచ్చావా!" అని అప్రయత్నంగా అనేశాడు అతనిలో రక్తం హోరుమని ప్రవహించింది

"అట్లా ఉన్నావేం అనారోగ్యంగా ఉన్నదా?" అని ప్రశ్నించింది నీరా

"అబ్బే యేమీలేదు" అని అంటూ తనకు తాను సర్దుకున్నాడు

క్షణం సేపు వారిద్దరి మధ్య నిశ్శబ్దంగా కాలం గడిచింది

"ఏం యిలా వచ్చావేం నీరా" అని అడిగాడు

ఎంలదు రాముా రెవు సాయింత్రం మా చర్చిలో నా పెండ్లి నిన్ను ఆహ్వానించడానికి వచ్చాను ఇదిగో ఆహ్వానం తప్పకుండా వస్తావుగా!" అంటూ రాముా చేతికందించింది నీరా ఆహ్వాన పత్రికని.

ఆ పిచ్చివాడు ఇదంతా కలగా భావించాడు "నీకా పెండ్లి నీరా" అని అప్రయత్నంగా అనేశాడు నీరాకు ఆ మాటలు వినపడలేదు అవి రాముా గొంతులోనే కొట్టుకున్నాయ్

"చాలా మంది స్నేహితుల్ని పిలవాలి తప్పక వస్తావుగా" అంటూ వెళ్ళిపోయింది నీరా.

తన కళ్ళను తానే నమ్మలేకపోయాడు తనదనుకున్న నీరా పరాయిదయిపోతుంది నీరామీద చాలా కోపం వచ్చింది ఆహ్వానాన్ని ముక్కలు ముక్కలుగా చించి వేశాడు— లోపల యేముందో నయినా చూడకుండా ఆమె నమ్ముకున్నందుకు తనను అన్యాయం చేస్తుందనుకోలేదు తన్ను గౌరవించి తనే భర్త కావాలని కోరుకుంటుందనుకున్నాడు ఇంతలో "వైరు సార్" అంటూ పోస్టుమాన్ వచ్చాడు లేచి వెళ్ళి వైరందుకున్నాడు రాముా అది కమల తండ్రి ఇచ్చిన వైరు రాముా ఇప్పటికి కళ్ళు తెరిచాడు తన్ను నమ్ముకున్న కమలకు తనే ఆ స్థితిని కలుగచేసినట్లు గ్రహించాడు తనే దైవమని తలంచిన కమలకు యేమిలోపం అందం, చందం అన్నీ ఉన్నవి కాని చదువు తక్కువ తను యెన్ని మాటలన్నా అన్నీ భరించి తన మాట కెదురాడకుండా నడచింది వెళ్ళేటప్పుడు కన్నీళ్ళతో శలవు అడగాలనుకున్నది అప్పుడు తనెంత తిరస్కార భావం ప్రదర్శించాడు శలవు అడగలేక అడగకుండానే బండెక్కినది అప్పుడైనా పల్లెత్తుమాట అనలేదు అటువంటి సుగుణశీలను తను కాలదన్నుకున్నాడు ఈ పాపానికి ప్రాయశ్చిత్తం ఉన్నదా? జరిగిపోయిన తన చర్యలన్నీ ఒక్కసారి మెదడులో గిర,గిరా తిరిగినయ్ కళ్ళవెంట నీరు కాల్వలు కట్టింది చావు మంచం మీద ఉన్న కమల ఇంతకూ తనకు దక్కుతుందా?

అప్పటికప్పుడు బయలుదేరాడు రైల్లో అంతా కమల గురించి ఆలోచిస్తున్నాడు. మరునాడు తొమ్మిది గంటలకు ఆ ఊరు చేర్నాడు మామయ్య ఇల్లు చేరేసరికి ఇంట్లో నుండి రోదన ధ్వని వినపడింది ఒక్క ఉరుకున ఇంట్లోకి వెళ్ళాడు అప్పటికే అంతా అయిపోయింది శవాన్ని క్రిందకు దించారు ఆ దృశ్యాన్ని చూడలేకపోయాడు "తన భార్య కమల క్రింద పడుకున్నదా?" అతని మనస్సు మనస్సులో లేదు. కమలా అని అరుస్తూ ఆ శవముమీద పడి పిచ్చివాడికి మల్లె యేడనడం మొదలు పెట్టాడు.

అల్లుడు రావడం చూడగానే మామయ్యకు చాలా కోపం వచ్చింది. తనబిడ్డమీదపడి "నన్నుక్షమించవా కమలా!" అని అడుగుతున్న అల్లుణ్ని చూడగానే తన ముద్దుబిడ్డ కడసారి మాటలు జ్ఞాపకానికొచ్చాయి — "ఆయన చాలా మంచివారునాన్న ఆయనకు నన్ను చేసుకోవడం ఇష్టంలేదు తప్పంతా నీదే. నేను ఆయనతో సుఖపడలేను ఆయన అనుమతి లేకుండా నన్నిచ్చి పెండ్లి చేశారు తల్లి దండ్రుల ఆజ్ఞ దాటలేక ఆయన నన్ను చేసుకున్నారు ఇప్పుడు నాస్థితిచూచి విచారించి యేంలాభం లేదు, నేను బ్రతికిఉండగా ఆయన ఈ గడప త్రొక్కరు నేను చచ్చిపోయిన తరువాత నా శవాన్ని చూచి చాలా పశ్చాత్తాపపడతారని నాదృఢ విశ్వాసం నేను పోయిన తరువాత ఆయన ఇక్కడికి వస్తేమటుకు ఆయన్ని అగౌరవపరచకు. నాన్నా ఇదే నాకడసారి కోరిక తెలిసిందా" అంటూ కన్నుమూసింది తనగారాబు కూతురు,

తనకూతురు కోరిక ప్రకారం తన లోపాన్ని తనలోనే అంతమొందించుకుని "చూడునాయనా! జరిగిపోయిన దాన్ని గురించి విచారించి లాభంలేదు చేతులు కాలిన తర్వాత ఆకులుపట్టుకుంటె యేం లాభంచెప్పు మించిపోయిన తరువాత వచ్చావు దాని శవాన్నయినా చూడగలిగావు బ్రతికుండగా దాని మంచితనం తెలుసుకోలేకపోయావు చచ్చినతరువాత మంచితనాన్ని తలుచుకుని విచారపడితే మాత్రం చచ్చినవాళ్ళు బ్రతికివస్తారా చెప్పు బాగా చదువుకున్నవాడివి ఏదోతెలియక తప్పుపనిచేశావు. ఇప్పుడు పశ్చాత్తాపపడి ఏంలాభం? అది చచ్చిపోవడమే మేలని తోస్తుంది నామటుకు చిన్నతనంలో తల్లిని పోగొట్టుకుంది నన్నే తల్లిగా నమ్మి నాచేతుల్లోనే పెరిగి పెద్దదయింది నిన్ను వివాహం చేసుకుని సుఖపడదామనుకుంది కాని దానికి సుఖించేయోగంలేదు చేసుకున్న భర్త తిరస్కరిస్తే, యేముఖం పెట్టుకుని ఈ ప్రపంచంలో అందరిచేత వేలుపెట్టి చూపించుకోకుండా యేమని బ్రతుకుతుంది నాకూతురు చచ్చిపోయింది. నాబిడ్డ పోయినందుకు నేను విచారించను నాయనా! ఇకనైనా కళ్ళువిప్పి లోకాన్ని

(తరువాయి 73-వ పేజీలో)

సంపాదన

కాని అనుభవించే ఆనందం ఏది? తనలో ఈ సంపాదించాలనే ఆరాటం లేకపోతే తన జీవితం సౌఖ్యాన్ని రుచిచూసేదేమో! ఈ సంపాదనకు అంతం ఎక్కడ? చావులో.

పిల్ల ఏడుపు విని ఉలిక్కిపడి లేచాడు ఆలోచననుంచి. భార్య అయిదో పిల్లను కొడుతూంది.

"ఎందుకే అట్లా చావచితక కొడతావు?" అన్నాడు కాంతారావు.

"చూడండి బజారుకెళ్ళి ఆరణాల దారపు వుండ తీసుకురమ్మని అర్ధరూపాయి యిస్తే మిగిలిన బేడ పారేసి వచ్చింది" అన్నది మా ఉష.

"ఇంకా నాలుగు బాదు. బేడ పారేయటమా? కాస్త లేదూ దానికి అప్పుడే డబ్బు మీద అంత నిర్లక్ష్యమా!" అన్నాడు కాంతారావు కోపంగా. వెంటనే నాలుక కొరుక్కున్నాడు. ఏం బేడ పారేస్తే?

అభాగిని

(68-వ పేజీనుండి)

చూడు. నీకునచ్చిన పిల్లను పెండ్లి చేసుకుని సుఖపడు" అని ఒదార్చాడు మామ రామూన్ను.

ఆపదిరోజులు అక్కడేఉండి కమలదినం పూర్తిచేసుకుని ఇంటికితిరిగి వచ్చాడు. రామూ తల్లీ దండ్రీ మళ్లీ పెళ్లి చేసుకోమన్నారు. కాని అతనిమనస్సు ఒప్పుకోలేదు 'బ్రతికినన్నాళ్ళు సుఖపెట్టలేదు. చచ్చిపోయిన తరువాత కూడా ఆమె మనస్సుకు అశాంతి కలిగించలేను నాన్న" అంటూ యేడ్చాడు. అప్పటినుండి ఇంట్లో పెళ్ళిమాట యెత్తడానికే భయం.

ఈ కధంతా సంవత్సరం క్రిందజరిగింది. మామగారు వ్రాసిన ఉత్తరంచూచి అంతాతల్చుకుని యేడుస్తున్నాడు రామూ! ఇంతలో వెనకనుంచి తనబుజం తట్టినట్లు గ్రహించి వెనక్కి తిరిగిచూచాడు. పదినెలలు మోసికన్న తల్లి కనపడింది. ఆమాతృశ్రీని చూచి "అమ్మా" అంటూ యేడ్చాడు.

"ఏడిస్తే యేమన్నా మనకోసంవస్తారా చెప్పు నాయనా! పువ్వు అన్న తరవాత చచ్చితీరాల్సిందేగా! కొంచెం ముందు వెనుక అంతే. ఇదంతా మర్చిపోయి సంవత్సరీకానికి మామయ్య ఊరికి బయలుదేరునాయనా. కండ్లుతుడుచుకో తప్పు" అని చెప్పింది మాతృశ్రీ.

ఆమాటలువిని రామూ కండ్లు తుడుచుకుని అక్కడ్నుంచి వెళ్ళిపోయాడు.

★

★

ప్రస్తుతం ఇండియాలో పని చేస్తున్న ముగ్గురు న్యూజీలండ్ నర్సులు. వీరు కొలంబో ప్లాన్ క్రింద మన దేశానికొచ్చారు. పైపటంలో వారు న్యూజీలండ్‌లోనున్న సిలోసీస్ డెంటల్ నర్సు ట్రైనీలతో సంప్రదిస్తున్నారు.

★